# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ జనవరి 30 గురువారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 192

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## పిజి వైద్య విద్యలో స్థానిక కోటా రద్దు

ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉండాల్సిందే

స్థానికత రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం వ్యాఖ్య



2లో



మౌని అమావాస్య సందర్భంగా పుణ్యస్నానాలు చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. దీంతో నేటి తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాటలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మన దేశంలో గతంలో కూడా పర్వదినాలు, మేళాల సందర్భంగా పలుమార్లు దుర్ఘటనలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో దాదాపు 200 మందికిపైగా చనిపోయిన ఘటనలు ఉన్నాయి. అతిపెద్ద ఉత్సవాల సమయంలో ప్రభుత్వాలు ఎంత అప్రమత్తంగా వ్యవహరించాలో ఈ ప్రమాదాలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. వీటిల్లో అత్యధికంగా వదంతులు, భక్తుల్లో భయాలు, కొందరు నాయకుల అత్యుత్సాహం వంటి వాటివల్లే ఇలాంటివి చోటుచేసుకొన్నాయి.

కుంభమేళా లో 30 మంది తొక్కిసలాట మృతులు



# కుంభమేళాలో తొక్కిసలాట

మహాకుంభమేళాలో

భారీ విషాదం

తొక్కిసలాటలో కనీసం 30మంది మృత్యువాత

మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు

చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన

భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు

తక్షణం స్పందించిన

యూపి ప్రభుత్వం

అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**ప్రయాగ్‌రాజ్:** గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్ రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగిం చనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు.

ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు.

విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త

మిగతా 2లో

# సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం

**రాష్ట్రంలో నిర్వహించిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతమైందని, అది దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.**

సామాజిక సాధికారత, అభ్యున్నతికి దోహదం

రెండు రోజుల్లో ముసాయిదా నివేదిక

ఫిబ్రవరి 2న మంత్రివర్గ ఉపసంఘానికి...

సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో నిర్వహించిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతమైందని, అది దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సర్వే సామాజిక సాధికారతను సాధించడానికి, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందని, రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సిద్ధం చేసి, ఫిబ్రవరి 2న మంత్రివర్గ ఉపసంఘానికి అందించాలని ఆయన ఆదేశించారు. సర్వేపై బుధవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సర్వేను విజయవంతంగా నిర్వహించారంటూ అధికారులు, ఉద్యోగులను సీఎం అభినందించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... "ప్రజలకిచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించి చిత్తశుద్ధిని చాటుకుంది. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే 2024 ఫిబ్రవరి 4న సర్వేపై నిర్ణయం తీసుకుని, 16న శాసనసభలో తీర్మానం చేశాం. సెప్టెంబరు 12న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించాం. అక్టోబరు 9న మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులపై చర్చించి, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించాం. అక్టోబరు 10న సర్వే విధివిధానాలతో జీవో నంబరు-18 జారీ చేశాం. నవంబరు 6న సర్వే మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబరు మొదటివారంలో పూర్తయింది. ఈ మహాయజ్ఞంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కలిసి దాదాపు లక్ష మందికిపైగా పాలుపంచుకున్నారు. ఇంటింటికీ వెళ్లి దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను గుర్తించారు. మన సమగ్ర సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. జాతీయస్థాయిలో ప్రశంసలు లభించాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడతాయి" అని వివరించారు.అధికారులు మాట్లాడుతూ... "దాదాపు 96 శాతానికిపైగా కుటుంబాల వివరాలను సర్వే బృందాలు సేకరించాయి. కొన్ని కుటుంబాలు సర్వేకు నిరాకరించాయి. కొన్నిచోట్ల ఇళ్లకు తాళాలు ఉండటం, మరికొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవడంతో సర్వేలో పాలుపంచుకోలేదు"అని వెల్లడించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికపైనా చర్చ

ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ నివేదికపైనా సీఎం చర్చించినట్లు తెలిసింది.

## ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు

8 రాష్ట్రాల్లో ఆపరేషన్‌తో బట్టబయలు

దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు

తెలంగాణలో 74 .. హైదరాబాద్‌లో 33 కేసులు

మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు

కొన్ని కేసుల్లో బ్యాంకు ఉద్యోగులే నిందితులు

వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

2లో



## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్15..



ఇస్రో వందో ప్రయోగం విజయవంతం...

శ్రీహరికోట: ఇస్రో చరిత్రాత్మక వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని షార్ నుంచి జీఎస్‌ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం.. ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250కిలోలు. ఇది కొత్తతరం నావిగేషన్ ఉపగ్రహాల్లో రెండోది. ఇస్రో అధిపతిగా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం కావడంతో ఆయనే స్వయంగా అన్ని ప్రక్రియలనూ పర్యవేక్షించారు. భౌగోళిక, వైమానిక, సముద్ర నేవిగేషన్ సేవల కోసం ఈ ఉపగ్రహ ప్రయోగం ఉపయోగపడనుంది.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్



**అమరావతి:** జగన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం జాతీయ సర్వే సంస్థ 'అసర్' నివేదికతో బయటపడిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. జగన్.. ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ధ్వజమెత్తారు. పబ్లిసిటీ కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేశారు తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. 2018లో తెదేపా హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు.. వైకాపా పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించిందన్నారు. అడ్డగోలుగా జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు.. తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం.. ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయని మండిపడ్డారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో
దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ప్రభుత్వపు పాలకులు అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారన్నారు. అక్షరాలు, అంకెలు కూడా గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు ఉన్నారని, స్కూళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు కూడా సరిగా చదవలేని స్థితిలో ఉన్నారని, విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నానని వివరించారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని చెప్పారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారో తెలుసుకుని, మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య అందించే ప్రయత్నాలు చేయడం ప్రారంభించామన్నారు. విద్యార్థులకు క్రీడలతో సహా ఇతర రంగాల్లో కూడా గైడెన్స్ ఇవ్వడం, పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం మొదలైన అనేక అంశాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామని లోకేష్ ప్రకటించారు. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికానని వెల్లడించారు. త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నామన్నారు.

# కుంభమేళాలో తొక్కిసలాట

బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది.

# పంచగ్రామాల
## భూ సమస్యకు పరిష్కారం

**అమరావతి:** విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం పంచగ్రామాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ముఖ్య నేతలతోపాటు రెవెన్యూ, దేవాదాయ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో ఈ రోజు కీలక సమీక్ష నిర్వహించారన్నారు. ఈ క్రమంలో చాలా ఏళ్లుగా ఉన్న ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉన్నతాధికారులందరితో మాట్లాడారని తెలిపారు. అందులోభాగంగా సింహచలం పంచ గ్రామాల సమస్యపై పరిష్కారాన్ని ఆయన సూచించారని వివరించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ శ్రీభరత్ మీడియాతో మాట్లాడారు. దీనిపై లీగల్ ఓపీనియన్‌ను తీసుకోని కేంద్ర మాజీ మంత్రి పి. అశోక్ గజపతిరాజు అనుమతితో ప్రత్యమ్నాయంగా భూమి ఇచ్చి.. తద్వారా 12 వేల నివాసాలను రెగ్యూలరైజ్ చేసే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్తోందన్నారు. 70 వేల మందికి మంచి జరిగేలా 296 జీవోను గతంలో టీడీపీ ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదే ప్రభుత్వం ప్రస్తుతం ఆ దిశగా చర్యలు తీసుకోంటుందని తెలిపారు. 0 నుంచి 150 యార్డ్ ఉన్న వాటికి ఎలా అయితే రెగ్యులరైజ్ చేస్తున్నామో.. అదే విధంగా పంచగ్రామాల సమస్యను పరిష్కరించాలని నిర్ణయించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇక పాత తేదీ ప్రకారం పట్టాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గాజువాక ప్రాంతంలో గతంలో 301 జీవో ఇవ్వడం వల్ల 2018 నుండి ఈ వ్యవహారం నడుస్తోందని గుర్తు చేశారు. జీవోను సైతం సవరించి వారికి కూడా న్యాయం చేయాలని నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మిగలిన ప్రాంతాల్లో ఈ తరహా జఠిలమయిన సమస్యలను సైతం పరిష్కరిస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భద్రత, భరోసా వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పెట్టుబడిదారులను ఆహ్వానించేలా ఒక సానుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. ఎవరి వల్ల మంచి జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. ఎప్పటినుంచో ఉన్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తున్నాం. సింహాచలం పంచగ్రామాల సమస్య కూడా త్వరలోనే పరిష్కారం కాబోతోంది. దాదాపు 500 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా ఇచ్చి 12,149 ఇళ్లను రెగ్యులరైజ్ చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. గతంలోలో జీవో నెం.225 ఇచ్చాం. ఎంత భూమి ఆక్రమణకు గురైందో.. దానికి సమానంగా భూమి ఇచ్చేందుకు ఆనాడు నిర్ణయించారు. జీవో రాగానే కొంత మంది కోర్టుకు వెళ్లారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేకపోయింది. సుమారు 12,149 కుటుంబాలకు న్యాయం చేయాలనే ఆలోచన కూడా వైకాపా ప్రభుత్వం చేయలేకపోయింది. సింహాచలం భూములను ఆక్రమించి
12,149 ఇళ్లను నిర్మించుకున్నారు. వాటి క్రమబద్ధీకరణకు గతంలోనూ ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నాం. దీని రిజిస్ట్రేషన్ విలువ రూ.5,300 కోట్ల వరకూ ఉంది. పెదగంట్యాడ, గాజువాక తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నాం. దేవస్థానానికి చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నాం. అని వివరించారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నాం. తెదేపా హయాంలో ఇచ్చిన డీడ్‌ను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే పట్టాలు ఇచ్చి రెండేళ్లలోనే శాశ్వత హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ అంశంపై గురువారం కౌంటర్ దాఖలు చేయబోతున్నాం.



# వరంగల్‌లో మల్టీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్..

తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధం చేస్తోంది. ఈ క్రమం లోనే.. వరంగల్‌ను అన్ని రకాలు అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే పలు రంగాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు వైద్య రంగంపై దృష్టి సారిం చింది. ఇందులో భాగంగానే.. గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను శరవేగంగా కొనసాగిస్తోంది. కాగా.. ఈ నెలాఖరులోగా ఆస్పత్రి నిర్మాణంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని ఉన్నతా ధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్‌పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్‌లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరగంల్‌ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో..

నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది. గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పకడలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైప్‌లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగి ంచుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.

ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు.. అన్ని పనులు శరవేగంగా సాగుతున్నాయి.

కాగా.. భవన నిర్మాణం, సర్వీసుల కోసం రూ.884 కోట్లు ఖర్చు చేస్తుండగా.. రూ.107 కోట్లతో వైద్యపరికరాలు కొనుగోలు చేస్తున్నారు. ఇక..

మిగతా పనులకు రూ.125 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. మొత్తంగా.. రూ.1,116 కోట్లతో ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. కాగా.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. వరంగల్ జిల్లా ప్రజలకు వైద్యానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆన్‌లైన్ మోసల గుట్టురట్టు



**హైదరాబాద్:** అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా.. వాటిలో తెలంగాణలో 74 కేసులు.. హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా.. రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడించారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జూనైద్ నగదును.. క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే మీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో.. మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు అధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని.. ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడింగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే.. రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయింద న్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో.. ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోం దన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చెల్లిని చంపిన అన్న

అమరావతి: కనురెప్పే కాటేసింది.. రక్షించాల్సిన సోదరుడే కర్కశంగా చంపేశాడు.. అదీ ప్లాన్ చేసి మరీ హత్య చేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరించాడు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాల వెనక్కి వెళ్ళాడు. ప్రకాశంజిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన డబ్బుకోసం రక్తసంబంధాలను కలుషితం చేసేలా మారిందనడానికి ఉదహారణగా నిలిచింది. బీమా సంస్థల నుంచి క్లెయిం పొందేందుకు సొంత చెల్లెలను హత్యచేసిన ఘటన గతేడాది ఫిబ్రవరి 24న ప్రకాశం జిల్లా కాటూరివారిపాలెం సమీపంలో చోటుచేసుకొంది. 1.13 కోట్ల పరిహారం కోసం ఈ ఘాతుకానికి సొంత అన్నేచెల్లెల్ని చంపాడని తేలింది. అప్పట్లో రోడ్డుప్రమాదంగా ఈ కేసు నమోదైంది. అయితే అనంతరం పోలీసుల విచారణలో ఇది హత్యగా తేలింది. ఆ కేసు సంబంధించి వివరాలను పొదిలి సీఐ వెంకటేశ్వర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడుకు చెందిన మాలపాటి అశోక్‌రెడ్డి, సంధ్య అన్నాచెల్లెళ్లు.. సంధ్య (25) కుటుంబ కలహాల కారణంగా భర్తకు దూరంగా ఉంటోంది.. పునుగోడులోని తన అన్న అశోక్‌రెడ్డితో కలిసి ఉంటోంది. అశోక్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో అప్పులు చేసి పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్నాడు. ఒకవైపు భర్తకు దూరమై తన ఇంట్లో ఉన్న చెల్లెలు, మరోవైపు ఆర్థిక ఇబ్బందులు అశోక్‌రెడ్డిని రాక్షసుడిలా మార్చాయి. ఇటు చెల్లెల్ని వదిలించుకోవడమే కాకుండా ఆర్థికంగా లబ్ది పొందవచ్చన్న దురాలోచనలతో పన్నాగం పన్నాడు..చెల్లెలి పేరుతో పలు ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఆమెకు 1.13 కోట్ల రూపాయల వరకు జీవిత భీమా చేయించాడు. ఆపై ఆమెను చంపేసి యాక్సిడెంట్‌గా చిత్రీకరిస్తే భీమా సొమ్ముతో అప్పులు తీర్చేయవచ్చన్న కుట్ర పన్నాడు. అనుకుందే తడవుగా ప్లాన్ అమల్లో పెట్టాడు.. అనారోగ్యంతో బాధపడుతున్న తన చెల్లెల్ని ఒంగోలులోని ఆసుపత్రిలో చికిత్స పేరుతో తీసుకెళ్ళాడు. ఏడాది క్రితం 2024 ఫిబ్రవరి 4న ఒంగోలులోని ఓ ఆసుపత్రికి తీసుకొచ్చాడు. తిరిగి స్వగ్రామం కనిగిరి మండలం పునుగోడుకు వచ్చే క్రమంలో దారి మధ్యలో చెల్లెలు సంధ్యకు మత్తుబిళ్ళలు ఇచ్చి అపస్మారక స్థితికి వెళ్ళేలా చేశాడు. అనంతరం మార్గమధ్యంలో పొదిలి మండలం కాటూరివారిపాలెం దగ్గర కారును చెట్టుకు ఢీకొట్టి యాక్సిడెంట్ అయినట్టు మభ్యపెట్టాడు. మత్తులో ఉన్న చెల్లెలు గొంతునులిమి చంపేశాడు.. తనకు స్వల్ప గాయాలయ్యాయని గుంటూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరాడు. కారు యాక్సిడెంట్‌లో తన చెల్లెలు సంధ్య చనిపోయినట్టు నమ్మబలికిన అశోక్‌రెడ్డి ఆ తరువాత పోస్టుమార్టంలో అసలు నిజం బయటపడుతుందని భయపడ్డాడు. తన స్నేహితుడు మాలకొండారెడ్డికి ఈ విషయం చెప్పి సాయం చేయమని కోరాడు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ కోసం తన చెల్లెలు సంధ్య యాక్సిడెంట్ కారణంగా చనిపోయిందని చిత్రీకరించేందుకు పోస్టుమార్టం విధుల్లో ఉన్న ఆసుపత్రి ఉద్యోగికి 3 లక్షలు లంచం ఇచ్చాడు. అనుకున్న ప్రకారం సంధ్య అవయవాలను మార్చి రిపోర్ట్ పంపేలా చేశాడు. అయితే ఈ అవయవాల రిపోర్ట్‌ను ఇచ్చేందుకు కొన్ని అనుమానాలు ఉన్నాయన్న కారణంగా వైద్యులు తాత్సారం చేశారు. కొన్నాళ్ళు గడిచిన తరువాత పోస్టుమార్టం రిపోర్ట్ కోసం
అశోక్‌రెడ్డి వైద్యులను వత్తిడి చేయడం ప్రారంభించాడు. అశోక్‌రెడ్డి ప్రవర్తనపై పోస్టుమార్టం చేసే వైద్యులకు అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అశోక్‌రెడ్డిపై నిఘాపెట్టారు.
అశోక్‌రెడ్డికి తెలియకుండా విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో అశోక్‌రెడ్డి
ఉద్దేశ్యపూర్వకంగా భీమా డబ్బుల కోసం చెల్లెల్ని హత్యచేసినట్లు తేలడంతో అశోక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అశోక్‌రెడ్డికి సహకరించిన అతని స్నేహితుడు మాలకొండారెడ్డి, లంచం తీసుకున్న ఆసుపత్రి ఉద్యోగి యూసుఫ్‌ల కోసం గాలిస్తున్నట్టు పొదిలి సిఐ టి. వెంకటేశ్వర్లు తెలిపారు.

వేగుచుక్క

# జర్నలిస్టు మల్లెపూల నరేందర్ ఆదర్శనీయుడు.






**నుడా చైర్మన్ కేశ వేణు.**

**క్రీడాకారులకు బహుమతులు ప్రధానం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29 :**

జర్నలిస్టు స్వర్గీయ మల్లెపూల నరేంద్ర కుమార్ నిబద్ధతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది నేటితరం జర్నలిస్టులకు ఆదర్శంగా నిల్చారని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు మల్లెపూలు నరేంద్ర కుమార్ 34 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహశీలి 1991 జనవరి 29న ముదక్ పల్లి వద్ద పోలీస్, నక్సలైట్ల ఎదురుకాల్పులలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. చిన్న వయసులోనే వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ఉండి వార్తలను రాసేవారని అన్నారు. ఆయన గ్రామీణ ప్రాంత విలేఖరిగా పని చేస్తూ ఆ ప్రాంతాలలో ప్రభుత్వం స్పందించే రీతిలో ప్రజల సమస్యలను కండ్లకు కట్టినట్లు కథనాలు రాసేవారని అన్నారు. నాడు రవాణా సదుపాయం ఉండేది కాదు. అయినప్పటికీ తనకు ఏదైనా సమాచారం తెలిస్తే అక్కడికి తప్పకుండా వెళ్లి ఆ వార్తను కవర్ చేసేవారు. ఇందులో భాగంగానే జనవరి 29 న న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి పోలీస్ నక్సలైట్ల మధ్య జరిగిన ఎదురు కాల్పులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సంఘటన జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి ఆయనను గుర్తుంచుకొని ఆయన పేరిట కార్యక్రమాలు నిర్వహించడం నిర్వాహకులను, సహకారాలు అందిస్తున్న వారిని అభినందించారు. ఒక వ్యక్తి మృతి చెందితే ఆయన పేరిట ఐదు సంవత్సరాలు వరకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించి మర్చిపోతారు. కానీ జర్నలిస్టు నరేంద్రను 34 సంవత్సరాలుగా స్మరించుకుంటూ ఆయన పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం బహుశా ఎక్కడ లేదని అన్నారు. దీనిని ఇలాగే కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం జర్నలిజం దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. జర్నలిస్టులను కష్ట కాలంలో ఆదుకోవడానికి ఏర్పాటుచేసిన వెల్ఫేర్ కమిటీ కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు లు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్న వారి కుటుంబ పోషణకు సరిపడే ఆదాయం రాకపోవడం శోచనీయమన్నారు.

మరో అతిథి బాపూజీ వచనాలయం కమిటీ చైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ, జర్నలిజంలో మంచి గుర్తింపు పొందిన జర్నలిస్టుగా నరేందర్ గుర్తింపు పొంది ఆనాటి కాలంలోనే మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అందరితో మంచి స్నేహం కలిగి ఉన్న నరేందర్ కవిగా రచనలు కూడా చేశారని గుర్తు చేశారు. ఒకప్పుడు జర్నలిజం వృత్తిలో తక్కువ మంది కొనసాగవారు. ఇప్పుడు అనేక వృత్తిలో కొనసాగుతుండడం సంతోషకరం. కానీ జర్నలిస్టులకు సరైన జీతభత్యాలు లేకపోవడం దుర్భారమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు ఇలా కొనసాగిస్తూనే మరింత సంపాదన కోసం మరో మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. బాపూజీ వచనాలయంలో కమిటీలో ఐదుగురికి చోటు కల్పిస్తామని, ప్రెస్ క్లబ్ నుంచి పేర్లు అందజేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టు నరేంద్ర ను గుర్తుంచుకొని 34 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ తమలో ఐక్యత బావాన్ని కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర సోదరులను అభినందించారు.

**విజేతలకు బహుమతుల ప్రధానం...**

జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 34 వర్ధంతి పురస్కరించుకొని జర్నలిస్టులకు ఏర్పాటుచేసిన షటిల్ బ్యాట్మెంటన్ క్యారం పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. క్యారం పోటీలలో గెలుపొందిన సంజీవరెడ్డి సదానంద్ లకు ప్రథమ బహుమతి, డాన్స్ రాజు శ్రీకాంత్ లకు ద్వితీయ బహుమతులను ప్రధాన చేశారు. అలాగే షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీకాంత్, భాను తేజ లకు ప్రథమ బహుమతి, గంగా దాస్ దశరథులకు ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైరా శేఖర్, జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, స్పోర్ట్స్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు సాంబయ్య, కన్వీనర్ మల్లెపూల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించిన ఎమ్మెల్యే.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29:**



ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్నా మహాకుంభమేళకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా తరలి వెళ్లారు. మౌని అమావాస్య రోజున ప్రయాగ్ రాజ్ లోని గంగ, యమున, సరస్వతి నదుల పవిత్ర కలయిక అయిన త్రివేణి సంగమంలో కుటుంబ సమేతంగా పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ మహాకుంభమేళా అన్నిటికంటే అతి పవిత్రమైనది అని, అతి పెద్ద సాధు, సన్యాసుల కలయిక ఈ మహా కుంభమేళా అన్నారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానం ఆచరించడం వల్ల పాపాలు తొలగిపోయి పుణ్యం, మోక్షం లభిస్తుందని భక్తులందరి నమ్మకం అన్నారు. ఈ కుంభమేళాకు దేశ నలుమూలల నుండే కాకుండా విదేశాల నుండి కూడా భక్తులు కోట్ల సంఖ్యలో రావడం ప్రపంచ వ్యాప్తంగా మన సనాతన హిందూ ధర్మాన్ని ప్రతిబింభించేల ఉందన్నారు. సామాన్య భక్తులకు సైతం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి తెలంగాణ భక్తులందరి తరపున ధన్యవాదములు తెలిపారు.

# ఎన్పీడీసీఎల్ కంపెనీలో జిల్లా మూడవ స్థానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29**



ఎన్పీడీసీఎల్ సంస్థలో ఉత్తమ సేవలకు గాను రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ మేరకు
సీఎండి (వరంగల్) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డులను ప్రకటించారు. అందులో భాగంగా బుధవారం నగరంలోని జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో వరంగల్ ఆపరేషన్ 1చీఫ్ ఇంజనీర్ బూస అశోక్, జిల్లా ఎస్సీ రాపల్లి రవీందర్ కు సర్టిఫికెట్, మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా బూస అశోక్ మాట్లాడుతూ, జిల్లాలో డీఈలు, ఏడీలు, ఏఈలు ఉత్తమ సేవలు కనపర్చినందుకు అభినందించారు. ఇకముందు జిల్లా మొదటి స్థానానికి ఎదగాడానికి కృషి చేయాలని అన్నారు.
వేసవిలో నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 6 పవర్ ట్రాన్స్ఫార్మర్స్ 6 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13.1 కోట్లతో 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్స్ 41 టి మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే రూ" 6.47 కోట్లతో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ స్థాయి పెంచడం, అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణంలో అధిక లోడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించడం జరిగిందని తెలిపారు. అలాగే ట్రాన్స్ఫార్మర్లు స్థాయి కూడా పెంచడం జరిగిందని, ఐదు కోట్లతో కొత్తగా విసిబిలు ఏర్పాటు చేయడానికి పళ్ళు జరుగుతున్నాయని అన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం జరగకుండా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు ప్రజలకు అందజేయడానికి సంసిద్ధత చేయడానికి
ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. పనులు జరుగుతున్న వాటిని వేగవంతం చేసి ఫిబ్రవరి లోపు పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో
జిల్లా ఎస్ఈ రాపల్లి రవీందర్, ట్రాన్స్కో ఎస్ సి సూర్య నరసింహారావు, డిఇలు ఏ. రమేష్, పివి రాజేశ్వరరావు, జాదే ఉత్తమ్, అందుకోసం ఎండి ముక్తార్, వెంకటరమణ, పివి రావు మరియు జిల్లాలోని ఏడీ ఈ లు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.






**రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.**

**నగరంలో అవగాహన ర్యాలీ, సదస్సు.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29**




ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సూచించారు. పోలీసు, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని శ్రీరామ గార్డెన్?లో? అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో పాటు కాలనీలో వాహనదారులకు హెల్మెట్?పై అవగాహన కల్పించాలన్నారు. కొందరు పాఠశాల స్థాయిలోనే నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, డీసీపీ బస్వారెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు రూల్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ ఉమామహేశ్వరరావు, ఎంవీఐ కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ"లకు ఆరోగ్యం పై అవగాహన సదస్సు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29:**



ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ (ఐజీడి) నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 వ తేదిలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మైక్రో న్యూట్రిషన్, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. అయోడిన్ లోపం రుగ్మతలు గురించి రెండో రోజయిన బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ నియంత్రణ పద్ధతులు, దాని ప్రాముఖ్యత గురించి అంగన్‌వాడీ కార్యకర్తలకు డిప్యూటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. అంజన అవగాహన కల్పించారు. సూక్ష్మపోషకాలు, సమతుల్య ఆహారం, అయోడిన్ లోపభూయిష్ట రుగ్మతల గురించి పూర్తి సమాచారన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాయత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ కె. సమత, ఐజిడి సిబ్బంది గంగ, రాధిక, రాజు, నారాయణ పోచయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సభాపతికి వారాహి అమ్మవారి ప్రతిష్టాపనకు ఆహ్వానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 29:**



జిల్లా కేంద్రంలోని అమ్మా వెంచర్ లొ ఫిబ్రవరి 10న నిర్వహించే వారాహి అమ్మవారి ఆలయ శంకు స్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆహ్వానించారు. ఈ మేరకు వారాహి అమ్మవారి కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ గుప్తా బుధవారం సభాపతి హైదారాబాద్ లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# విఐపి సంస్కృతి వల్లనే ప్రయాగ్ రాజ్ ఘటన

**కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గేల విమర్శలు**

**యూపి సిఎం యోగిని తప్పించాలన్న అఖిలేశ్**

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకున్న ఘటనలో 20మందిక పైగా మృతి చెందగా, అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ ఘటనపై స్పందించారు. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా వీఐపీల తరలింపుపై ప్రత్యేక దృష్టిసారించడమే దీనికి కారణమని ఆయన విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'మహా కుంభమేళా లో తొక్కిసలాట ఘటనలో అనేకమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, గాయాలపాలవడం చాలా బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా. పాలనా యంత్రాంగం సాధారణ భక్తుల గురించి కాకుండా.. వీఐపీల తరలింపుపై ఎక్కువ దృష్టిపెట్టడమే ఈ విషాద సంఘటనకు కారణం. ఈ మహా కుంభమేళాలో మహాస్నానాలు ఇంకా అనేకం జరగాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఇలాంటి విషాదకర ఘటనలు పునారావృతం కాకుండా వ్యవస్థను మెరుగుపరచాలి.

వేగుచుక్క

# ‘కన్నప్ప’లో ప్రభాస్ లుక్..






మంచు విష్ణు హీరోగా ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న మూవీ ‘కన్నప్ప’. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మంచు విష్ణు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ఎంతో మంది ప్రముఖ నటీనటులు అతిథి పాత్రలో కనిపించబోతున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, అక్షయ్ కుమార్‌లు సినిమాలో గెస్ట్ రోల్స్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పాత్రలను రివీల్ చేసి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ప్రతి పాత్ర కన్నప్ప సినిమాపై అంచనాలు పెంచాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అందరి దృష్టి కన్నప్పలో ప్రభాస్ లుక్‌పై ఉందనే విషయం తెల్సిందే.

ఆ మధ్య కన్నప్పలో ప్రభాస్ ఎలా కనిపించబోతున్నారనే లుక్ రివీల్ అయ్యింది. ఆ లీక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ కాకముందే చిత్ర యూనిట్ సభ్యులు వేగంగా స్పందించి డిలీట్ చేయించారు. ఆ ఫోటోలు చూసిన వారు సైతం కన్నప్ప నుంచి ప్రభాస్ లుక్ అధికారికంగా ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు కన్నప్ప టీం నుంచి ప్రభాస్ లుక్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా విడుదల వరకు ప్రభాస్ లుక్ కోసం వెయిట్ చేయాల్సి ఉంటుందని కొందరు భావించారు. కానీ అప్పటి వరకు వెయిట్ చేయించకుండానే సస్పెన్స్‌కి తెర దించుతూ ప్రభాస్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నారు.

కన్నప్పలోని తన పాత్ర లుక్‌ను ఫిబ్రవరి 3న విడుదల చేయబోతున్నట్లు ఉన్న పోస్టర్‌ను ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. దాంతో ఒక్కసారిగా కన్నప్ప గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ప్రభాస్ కళ్ల వరకి చూపించి నుదుటిన విభూది పెట్టుకుని, త్రిశూలం పట్టుకుని ఉన్న పోస్టర్‌ను చూపించడం ద్వారా అంచనాలు మరింతగా పెంచారు. ప్రభాస్ ఈ సెమీ లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ కళ్లలో రౌద్రం చూస్తూ ఉంటే సినిమాలో ప్రభాస్ లుక్ మరో లెవల్‌లో ఉంటుందేమో అనిపిస్తుందని నెటిజన్స్, ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కన్నప్ప స్థాయిని పది రెట్లు పెంచే విధంగా ప్రభాస్ లుక్ ఉండటం ఖాయం అనిపిస్తుంది. ‘కన్నప్ప’ సినిమాని పనికట్టుకుని ట్రోల్ చేసే బ్యాచ్ నోళ్లు మూత పడేట్టుగానే ప్రభాస్ పోస్టర్ ఉంది.

ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యింది. ఫిబ్రవరి లేదా మార్చి నెలలోనే సినిమా మొదటి కాపీ సిద్ధం కానుందని తెలుస్తోంది. సినిమాను విభిన్నంగా ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో మంచు విష్ణు చాలా ముందు నుంచే ఇలా పోస్టర్స్‌ను ఒకొక్కటి చొప్పున విడుదల చేస్తూ వస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా జ్యోతిర్లింగాలను దర్శించుకోబోతున్నట్లు మంచు విష్ణు ప్రకటించారు. చాలా కాలంగా మంచు విష్ణు ఈ సినిమాపై వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా కథ రచనలో మంచు విష్ణు కీలకంగా ఉన్నారు. మంచు విష్ణు ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నారు. మరి ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# మంచుకి చేదు అనుభవం..



మంచు లక్ష్మీ ఇండిగో ఎయిర్ లైన్స్ మీద వరుసగా ట్వీట్లు వేస్తూనే ఉంది. ఇండిగో సిబ్బంది ప్రవర్తించే తీరు, అక్కడి విధానాల మీద మండి పడింది. ఇదేం పద్దతి? ఓ ఎయిర్ లైన్స్‌ను ఇలానే నడిపిస్తారా? కస్టమర్లతో ఇలానే ప్రవర్తిస్తారా? అంటూ ఫైర్ అయింది. ఇక ఇండిగో మీద ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇదేమీ మొదటి సారి కాదు. ఇంతకు ముందు కూడా మంచు లక్ష్మీ ఇలానే ఇండిగో తీరు మీద అసహనం వ్యక్తం చేసింది.మంచు లక్ష్మీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వరుసగా ట్వీట్ల మీద ట్వీట్లు వేస్తోంది. ఇండిగో ఎయిర్ లైన్స్ మీద మంచు లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. మంచు లక్ష్మీకి ఇండిగో టీం నుంచి చేదు అనుభవం ఎదురైంది. లగేజ్ విషయంలో మరోసారి మంచు లక్ష్మీకి ఇబ్బంది తలెత్తింది. గతంలోనూ మంచు లక్ష్మీ ఇలా ఇండిగో మీద అగ్గి మీద గుగ్గిలం అయిన సంగతి తెలిసిందే. అసలు ఈ ఇండిగో సంస్థ ఈ మధ్య కాస్త నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నట్టుగా కనిపిస్తోంది.

చాలా మంది సెలెబ్రిటీలు ఇండిగో మీద వరుసగా కంప్లైంట్స్ ఇస్తూనే ఉన్నారు. ఇండిగో ఎయిర్ లైన్స్ సర్వీస్ గానీ, టీం బిహేవియర్ గానీ సరిగ్గా లేదని, దురుసుగా ప్రవర్తిస్తున్నారని, లగేజీ విషయంలోనూ బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారని అంతా ఫిర్యాదులు చేస్తున్నారు.

తాజాగా మళ్లీ మంచు లక్ష్మీ ఇండిగో వ్యవహార శైలి మీద విరుచుకుపడింది. ఇదేం పద్ధతి, ఇదేం నిర్వహణ అంటూ తన అసహనాన్ని వ్యక్తం చేసింది.

నా బ్యాగుని నిర్దాక్షిణ్యంగా లాగి పక్కన పడేశారు.. కనీసం నా బ్యాగుని ఓపెన్ చేసుకుని చూసుకునే అవకాశం కూడా ఇవ్వడం లేదు.. నా బ్యాగులోని వస్తువులు పోతే..ఏమైనా అయితే మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకుంటారా? అంటూ మంచు లక్ష్మీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మరి ఇంత వరకు మంచు లక్ష్మీ ట్వీట్ల మీద ఇండిగో టీం స్పందించలేదు. ఇక మంచు లక్ష్మీ ట్వీట్‌కు జనాలు స్పందిస్తూ.. మాక్కూడా ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయ్.. ఈ మధ్య ఇండిగో వరెస్ట్‌గా మారిందని అంటున్నారు. సర్వీస్ సరిగ్గా లేదని, స్టాఫ్ కూడా చాలా రూడ్‌గా ప్రవర్తిస్తున్నారని చెప్పుకొచ్చారు. మొత్తానికి మంచు లక్ష్మీకి మాత్రం ఇలా ఇండిగో ఇంకెన్ని ఇబ్బందులు ఎదురవుతాయో చూడాలి. గతంలోనూ చాలా మంది హీరోయిన్లు కూడా ఈ ఇండిగో సర్వీస్‌ల మీద కంప్లైంట్స్ చేశారు. మంచు లక్ష్మీ తాజాగా తన ఫ్రెండ్స్‌తో కలిసి సందడి చేసింది. ఈ క్రమంలో తాప్సీ, మంచు లక్ష్మీ ఫోటోలు కూడా నెట్టింట్లో వైరల్ అయ్యాయి.

# మళ్లీ కంటిన్యూ అయితే...



తెలుగు రాష్ట్రాల్లో శ్రీరెడ్డి చాలా పాపులర్. ఆమె తెలుగు సినిమా ఇండస్ట్రీ వారి నుంచి మొదలుకుని రాజకీయాల్లో ఉన్న వారి వరకు తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసి వివాదాస్పద బ్యూటీగా నిలిచింది. సినిమా ఇండస్ట్రీలోని కొందరిపై శ్రీరెడ్డి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్‌లో సభ్యత్వం కోసం ఆమె చేసిన పోరాటం అంతా ఇంతా కాదు. ఇండస్ట్రీలో ఆమెపై వచ్చిన వ్యతిరేకత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాంతో ఆమె తమిళనాడు షిఫ్ట్ అయింది. కొన్నాళ్లు యూట్యూబ్ ద్వారా కంటెంట్ ఇస్తూ వచ్చింది. జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో వైకాపా పార్టీకి వీర విధేయురాలిగా పనిచేశారు.

వైసీపీ పార్టీ గెలుపు కోసం చాలానే కష్టపడింది శ్రీరెడ్డి. జగన్‌ని కానీ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని కానీ ఎవరైనా ఏమైనా అంటే ఎవరు స్పందించినా స్పందించకపోయినా శ్రీరెడ్డి వాయిస్ అయితే గట్టిగా వినిపించింది.

అయితే శ్రీరెడ్డి.. వైసీపీ పార్టీ మాత్రం పెద్దగా పట్టించుకోలేదు. ఆమె సేవల్ని వినియోగించుకోకుండా దూరం పెట్టింది. కాగా శ్రీరెడ్డి మాత్రం పార్టీపై విధేయత చూపిస్తూనే ఉన్నారు. ఇక ఎప్పుడైతే కూటమి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయ్యారో అప్పటి నుంచి శ్రీరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మానేశారు.

ఈమధ్య కాలంలో రాజకీయాల గురించి, రాజకీయ నాయకుల గురించి పెద్దగా మాట్లాడుకుండా తనపని తాను చేసుకుంటున్న శ్రీరెడ్డి మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి తన పేరుతో కొంత మంది ఫేక్ అకౌంట్స్‌ను క్రియేట్ చేసి, తన కంటెంట్‌ను పోస్ట్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేసింది. తనకు ఉన్నది ఒకే ఒక్క అకౌంట్ అని, దాన్ని మాత్రమే ఫాలో కావాలని, ఇతర అకౌంట్స్‌లో వచ్చిన కంటెంట్ గురించి పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేసింది. అంతే కాకుండా తనపేరుతో అకౌంట్స్‌ను రన్ చేస్తున్న వారికి వార్నింగ్ ఇచ్చింది. మొదటి సారి కనుక స్వీట్‌గా చెబుతున్నాను అని, ఇదే కంటిన్యూ అయితే సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

కాగా శ్రీరెడ్డి పేరుతో సోషల్ మీడియాలో చాలా అకౌంట్‌లు దర్శనం ఇస్తున్నాయి. ఆమె ఫోటోలు వీడియోలు ఉపయోగించి కొన్ని అశ్లీల పోస్ట్‌లు దర్శనం ఇస్తున్నాయి. అంతేకుండా మరికొంతమంది కావాలనే ఆమెపై నెగిటివిటీని పెంచడానికి ఆమె ఫోటోను, పేరును వినియోగించి సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు షేర్ చేస్తూ ఫేక్ అకౌంట్స్‌ను జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయడానికి శ్రీరెడ్డి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మరి ఆ ఫేక్ అకౌంట్‌లను క్లోజ్ చేయకపోతే.. ఆమె గురించి తెలిసిందే కదా.. మామూలుగా ఉండదు మరి.



# షర్ట్ ఓపెన్ చేసిన భామలు

రకుల్ ప్రీత్ తాజాగా వదిలిన ఫోటోలు, నభా నటేష్ లో దుస్తుల్ని ప్రమోట్ చేస్తూ పెట్టిన పోజులు సోషల్ మీడియాని తగలబెట్టేసేలా ఉన్నాయి. ఈ భామల ఫోటోలు నెట్టింట్లో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మామూలుగానే అందాల ప్రదర్శనలో ఈ ఇద్దరు భామలు తమదైన ముద్రను వేస్తుంటారు. ఇద్దరూ వర్కౌట్లతో జిమ్‌లో పెట్టే పోజులు, వదిలే వీడి యోలు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చేలానే ఉంటాయి. సోషల్ మీడియాలో సెలెబ్రిటీలు అందులో మరీ ముఖ్యంగా హీరోయిన్లు తమ క్రేజ్‌ను, ఫాలోయింగ్‌ను కాపాడుకునేందుకు రకరకాల దారుల్ని వెతుక్కుంటున్నారు. అందాల ప్రదర్శనతో హీరోయిన్లు చేస్తున్న ఫోటో షూట్లు, వదలుతున్న ఫోటోలు, పెడుతున్న పోజులు ఎలా ఉంటున్నాయో అందరికీ తెలిసిందే. తెరపై కంటే ఇలా సోషల్ మీడియాలోనే ఎక్కువగా అందాలను ప్రదర్శిస్తున్నారు. ఈ అందాల ప్రదర్శనతో అయినా ఆఫర్లు వస్తాయని కొందరు ఆశపడుతుంటారు. ఇక తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్‌లు వదిలిన ఫోటోలు మంటలు పెడుతున్నాయి.

రకుల్ ప్రీత్ ప్రస్తుతం సౌత్‌ను దాదాపుగా వాష్ అవుట్ అయినట్టే. రకుల్ ప్రీత్‌కు తెలుగులో హిట్టు వచ్చి, పెద్ద సినిమాలో కనిపించి చాలా కాలమే అవుతోంది. ఆమె ఫోకస్ అంతా కూడా బాలీవుడ్ సినిమాల మీదే ఉంటోంది. ఇక్కడ మాత్రం అప్పుడప్పుడు వివాదాలతో వార్తల్లో నిలుస్తుంటుంది. ఆమె పేరుని రాజకీయంగా ముడిపెట్టి వచ్చే రూమర్లు, చేసే ట్రోలింగ్ అందరికీ తెలిసిందే. ఇక సోషల్ మీడియాలో ఈ భామ అప్పుడప్పుడు తన ఫాలోవర్ల మైండ్ బ్లాక్ చేసేలా ఫోటోలను వదులుతుంటుంది. తాజాగా రకుల్ ప్రీత్ వదిలిన ఫోటోలు, అందులో షర్ట్ లేకుండా, అందాలను ప్రదర్శించిన తీరుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఇక నభా నటేష్ అయితే బాలీవుడ్ భామ దిశా పటానీ బాటలో నడుస్తోన్నట్టు గా ఉంది. ఇంత వరకు కెల్విన్ క్లైన్ అనే లోదుస్తులకు దిశా పటానీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేది. తాజాగా నభా నటేష్, రకుల్ ప్రీత్ ఒకే టైపులో ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. ప్రస్తుతం వీరిద్దరి ఫోటోలు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతున్నాయి. నభా నటేష్ మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నిస్తోంది. కానీ ఆమెకు లక్ కలిసి రావడం లేదు. ఇక ఆమె హోప్స్ అన్నీ కూడా నిఖిల్ స్వయంభు చిత్రపైనే ఉన్నాయనిపిస్తోంది.

# సినిమా అంటే కళ కాదు కామర్స్..



టాలీవుడ్, కోలీవుడ్‌లో ఎనో సూపర్ హిట్ సినిమాలను చేసిన హీరో సిద్దార్థ్ ఈమధ్య కాలంలో చేస్తున్న వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన రాజకీయాలను ఉద్దేశించి, సినిమా ఇండస్ట్రీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఆమధ్య వైరల్ అయ్యాయి. తాజాగా సినిమా ఇండస్ట్రీ గురించి, బడ్జెట్, వసూళ్ల గురించి సిద్దార్థ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి ఆయన్ను వార్తల్లో నిలిపాయి. ఇండైరెక్ట్‌గా పుష్పతో పాటు ఇతర సినిమా కలెక్షన్లకు సిద్దార్థ కౌంటర్ ఇచ్చారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆయనేమన్నారో చూద్దాం.

ఒకప్పుడు సినిమా హిట్ అంటే.. 100 రోజులు, 150 రోజులు, 200.. 300 అని లెక్కలుండేవి. కానీ ఈ మధ్యకాలంలో ఈ లెక్కలన్నింటినీ చెరిపేశాయి కలెక్షన్లు. ఏ సినిమాకి ఎక్కువ కలెక్షన్లు వస్తే అదే హిట్టూ.. సినిమాలో కంటెంట్ ఉన్న్ లేకపోయినా కలెక్షన్లు వచ్చాయంటే అది హిట్టకిందే లెక్క కడుతుండటంతో ఈ కలెక్షన్ కిటుకులపై కీలక వ్యాఖ్యలు చేశారు హీరో సిద్దార్థ్. సినిమాకు వసూళ్లు బాగా వచ్చినంత మాత్రాన అది మంచి సినిమా అవ్వదని, ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ కళకు బదులు కామర్స్ ప్రధానంగా మారిందని అన్నారాయన. సినిమా అనేది కేవలం కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని హీరో సిద్దార్థ్ వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్‌లో జరిగిన సాహితీ ఉత్సవంలో సినిమా – సామాజిక మార్పు అంశంపై చర్చలో సినిమా ఇండస్ట్రీ నుంచి హీరో సిద్దార్థ్ పాల్గొన్నారు. ఆ సమయంలో సిద్దార్థ్ మాట్లాడుతూ సినిమా అనేది పూర్తి స్థాయి కమర్షియల్ ఎలిమెంట్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా బడ్జెట్, వసూళ్ల ప్రమాణంగానే ఇండస్ట్రీ నడుస్తుందని ఇండైరెక్ట్‌గా భారీ బడ్జెట్ సినిమాలపై అసహనం వ్యక్తం చేశారు.

సాహితీ ఉత్సవంలో సిద్దార్థ్ మాట్లాడుతూ.. ‘శ్రీశ్రీ గారి రచనలు చదవడంతో పాటు వేటూరి, సిరివెన్నెల గారి వల్ల తెలుగు భాష నేర్చుకున్నాను. మణిరత్నం గారి వద్ద సహాయ దర్శకుడిగా చేస్తున్న సమయంలో వేటూరి గారు పరిచయం అయ్యారు. వేటూరి, సిరివెన్నెల గారిని తెలుగులో ఏ చిన్న విషయం అర్థం కాకున్నా మొహమాటం లేకుండా అడిగేవాడిని. అలా తెలుసుకోవడం వల్లే నాకు తెలుగు భాష వచ్చింది. 7 భాషల్లో సినిమాలు చేసే అవకాశం నాకు దక్కింది. ఇప్పుడు సినిమాల గురించి బడ్జెట్, వసూళ్ల గురించి ఎక్కువ మాట్లాడుతున్నారు. సినిమాను ఒక కామర్స్‌గా మార్చేశారు. బాధ్యతాయుతంగా సినిమాలు చేయడం లేదు. సమాజంలో మహిళలు, పిల్లలు ఎక్కువగా హింసకు గురి అవుతున్నారు. వారి భద్రత గురించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి’ అని అన్నారు సిద్దార్థ్.

# వెంకీమామ రికార్డ్



సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఇప్పటికీ దుమ్ములేపుతున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు వచ్చిన టాక్, కొల్లగొడుతున్న రికార్డుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక సీనియర్ హీరోల్లో వెంకటేష్ ఇప్పుడు రికార్డుల్ని క్రియేట్ చేశాడు. ఇంత వరకు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో ఎవ్వరూ కొట్టని రికార్డుల్ని వెంకీమామ నెలకొల్పాడు. 270 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించిన ఘనత కేవలం వెంకీమామకే దక్కింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్రియేట్ చేస్తున్న రికార్డులు చేసిన టాలీవుడ్, ట్రేడ్ సర్కిళ్లు షాక్ అవుతున్నాయి. సంక్రాంతి సీజన్ ముగిసినా కూడా ఇదేం వసూళ్లురా నాయనా అనుకునేలా వస్తున్నాయి. ఇంకా అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. షోలన్నీ నిండిపోతోన్నాయి. ఫ్యామిలీ ఆడియెన్స్ దెబ్బకు సినిమాకు కాసుల వర్షం కురుస్తోంది. సినిమా టాక్, కలెక్షన్లకు తగ్గట్టుగా టీం ఇంకా ప్రమోషన్స్‌ను చేస్తూనే ఉంది. రీసెంట్‌గా భీమవరంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే.

భీమవరం సక్సెస్ మీట్‌లో వెంకీ మామ ఎనర్జీ చూసి అంతా షాక్ అవుతున్నారు. ఈ రేంజ్‌లో సినిమాను ప్రమోట్ చేసుకున్న హీరో ఇంకొకరు లేరని పొగిడేస్తున్నారు. ఓ సినిమా కోసం, ప్రమోషన్స్ ఈ వయసులోనూ ఇంత కష్టపడుతున్నాడు.. అంటూ వెంకీమామను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇక వెంకీమామ ఇప్పుడు టాలీవుడ్ సీనియర్ హీరోల్లో టాప్ పొజిషన్‌కు వెళ్లిపోయాడు. ఇన్ని రోజులు అసలు పోటీలోకి కూడా వెంకీమామ ఉండేవాడు కాదు. సీనియర్ హీరోలు అంటే చిరంజీవి, బాలయ్య మధ్యే పోటీ అనేట్టుగా ఉండేది. ఇక నాగార్జున అప్పుడప్పుడు అలా వచ్చి మెరుస్తాడు. కానీ ఎప్పుడూ కూడా పోటీ ఇచ్చే స్థాయిలో కలెక్షన్లను రాబట్టలేదు. ఇక వెంకీ మామ ఎఫ్ 2, ఎఫ్ 3లతో మెప్పించాడు. సైంధవ్ అని గత ఏడాది డిజాస్టర్ హిట్ ఇచ్చాడు. కానీ ఈ సారి మాత్రం ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యేలా బ్లాక్ బస్టర్ హిట్‌ను ఇచ్చాడు. కొన్ని చోట్ల అయితే పుష్ప 2, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డుల్ని కూడా లేపేశాడు.